# ఎద్దు మరియు గాడిద

అనగనగా ఒక ఊరిలో ఒక రైతు ఉండేవాడు. అతనికి ఒక గాడిద మరియు ఎద్దు ఉండేవి. అతను తన పొలాన్ని దున్నుటకు మరియు ఎడ్ల బండిని లాగడానికి తన ఎద్దును వాడేవాడు. ఆ ఎద్దు పనిభారంతో చాలా  అలిసిపోయింది. బాధగా ఉండేది.

ఎద్దును పనిభారం నుండి తప్పించుకోవడానికి గాడిద ఒక   సలహా ఇచ్చింది. మరుసటి రోజు నుండి ఆ ఎద్దు గడ్డి, నీరు తీసుకోకుండా జ్వరం వచ్చినదానిలా నటించసాగింది.

ఆ రైతు ఎద్దుకి జ్వరం వచ్చిందని భావించి, తన దగ్గర ఉన్న గాడిదని పొలం పనికి తీసుకొని వెళ్ళాడు. ఆ గాడిద ఆ పనిని చాలా భారంగా భావించింది. సాయంత్రం వచ్చాక గాడిద ఎద్దును కలిసింది.

గాడిద ఎద్దుతో- "నీవు రేపటి వరకు కోలుకోకుంటే, ఇగ నిన్ను కసాయి వానికి అమ్మేస్తాడట" అని అన్నది. మరుసటి రోజు ఎద్దు ఆ రైతు వచ్చేసరికి లేచి పనికి సిద్ధంగా కనిపించింది.అతడు ఆ ఎద్దును పొలంకు తీసుకొని వెళ్ళాడు.

ఈ విధముగా గాడిద చాలా తెలివితో ఆ పని నుండి తప్పించుకుంది.

ms badi.com

LIVEWORKSHEETS